ప్రజాశక్తి
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

శనగ రైతు డీలా



- భారీగా తగ్గిన ధరలు
- నష్టాలు మిగులుస్తున్న అపరాల సాగు
- తెరుచుకోని మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత ఖరీఫ్, ప్రస్తుత రబీలో గుంటూరు, పల్నాడు వరి, పత్తి సాగుకు విముఖత చూపిన రైతులు అపరాల సాగువైపు మొగ్గు చూపారు. ప్రధానంగా కంది, శనగ, మినుము,పెసర తదితర పంటలను సాగు చేసిన రైతులకు ఈ ఏడాది కనీసం ఖర్చులు కూడా రాని పరిస్థితి నెలకొంది. శనగ ధరలు బాగా పడిపోయాయి. మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు.

ప్రస్తుతం శనగ కనీస మద్ధతు ధర క్వింటాలు రూ.5400 ఉండగా ప్రస్తుతం మార్కెట్‌లో రూ.4500కి కొంటున్నారు. కొన్ని చోట్ల అయితే కేవలం రూ.4200 నుంచి రూ.4400 వరకు కొంటున్నారని రైతులు తెలిపారు. మినుమలు కనీస మద్ధతు ధర రూ.6600 కాగా రూ.7వేలు, కందులు రూ.6600కి గాను రూ.7వేలు, పెసలు కనీస మద్ధతు ధర రూ.7735 కాగా రూ.7 వేలకు కొనుగోలు చేస్తున్నారు. కందులు గతంలో క్వింటాలు రూ.8 వేల నుంచి రూ. 9 వేలకు కొనుగోలు చేయగా ప్రస్తుతం రూ.7 వేల నుంచి రూ.7500కి మాత్రమే కొంటున్నారని రైతులు చెబుతున్నారు. శనగ పంట బాగానే ఉన్నా ధరలు లేదని రైతులు వాపోతున్నారు. దీంతో ఖరీఫ్, రబీ సీజన్‌లో అపరాల సాగు చేసిన రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. రెండు నెలల క్రితం స్థిరంగా ఉన్న ధరలు ఉత్పత్తులు చేతికి వచ్చే ముందు బాగా తగ్గాయి. ప్రధానంగా కంది పప్పు ధరను అదుపు చేసేందుకు విదేశాల నుంచి కేంద్ర ప్రభుత్వం తక్కువ నాణ్యత కలిగిన కంది పప్పు దిగుమతికి అనుమతి ఇవ్వడంతో కందిసాగు రైతులకు శరఘాతంగా మారింది. గతంలో రూ.8 వేల వరకు పలికిన శనగల ధరలు ప్రస్తుతం రూ.4 వేలకు కూడా కొనుగోలు చేయని పరిస్థితిని ఎదురవ్వడంతో రైతులు కనీస పెట్టుబడి కూడా రావడం లేదని చెబుతున్నారు. ఎకరాకు కనీసం రూ.20 నుంచి రూ.30ఖర్చు అవుతుందని రైతులు

2లో

కన్న తల్లిని హతమార్చిన నిందితుడికి జీవిత ఖైదు

2లో

హాస్టల్స్‌లో ఎస్టీ కమిషన్ ఆకస్మిక తనిఖీ

- అధికారులపై కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ ఆగ్రహం

ప్రజాశక్తి-గుంటూరు

గిరిజన విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు చేయటంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చర్యలు తీసుకుంటుందని కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ హెచ్చరించారు. గురువారం స్థానిక మహిళా ప్రాంగణంలోని కళాశాల బాలికల వసతిగహాన్ని, గురుకుల పాఠశాల వసతి గహాన్ని, కొత్తపేటలోని కళాశాల విద్యార్థుల వసతి గహాన్ని శంకర్‌నాయక్ తనిఖీ చేశారు. మహిళా ప్రాంగణంలోని బాలికల వసతి గహాంలో సరైన డ్రైనేజీ లేదని. బాత్ రూమ్‌లకు డోర్లు లేవని, ఫ్యాన్లు, లైట్లు అరకొరగా ఉన్నాయని, మెనూ ప్రకారం ఆహారం అందించట్లేదని విద్యార్థులు శంకర్‌నాయక్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలపై వసతి గహం అధికారి రమాదేవిని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోవటంతో కమిషన్ సభ్యులు అమెపై ఆగ్రహించి, విచారించి, తగు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్‌నాయక్ విలేకరులతో 120 మంది బాలికలున్న స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్‌లో అనేక సమస్యలున్నాయని, గత మూడు నెలలుగా కమిషన్‌కు ఫిర్యాదులు అందుతున్నాయని, కమిషన్ చైర్మన్ ఆదేశాల



అల్పాహారాన్ని పరిశీలిస్తున్న శంకర్ నాయక్

2లో

రాష్ట్ర అభివృద్ధికి టిడిపిలో చేరిక

భారీ ర్యాలీతో తరలి వెళ్లిన కన్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ అనుచరులు, మద్దతుదారులతో గురువారం మధ్యాహ్నం టిడిపిలో చేరారు. అంతకు ముందు ఆయన తన అనుచరులతో గుంటూరు నుంచి భారీ ర్యాలీగా మంగళగిరి చేరుకున్నారు. ఆయనకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళగిరి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో చంద్రబాబు కన్నాకు పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కన్నాకు స్వాగతం పలుకుతున్నట్టు చెప్పారు. కన్నా నిత్యం ప్రజల్లో ఉంటారని అన్నారు. సిద్దాంతాలకు కట్టుబడి పనిచేసిన వ్యక్తి అని, హుందా తనంతో వ్యవహరిస్తారని, అన్నారు. గతంలో రాజకీయంగా కన్నాతో విభేదించామని వ్యక్తిగతంగా ఎప్పుడూ విమర్శించుకోలేదన్నారు. రాష్ట్రం అభివద్ధి కోసం కలిసి వచ్చిన కన్నాను ఆహ్వానిస్తున్నామని అన్నారు. బిజెపిని కాదని ప్రతిపక్షంలో ఉన్న టిడిపిలో చేరి రాజధానిగా అమరావతి ఉండాలని బలంగా ఆకాక్షించిన వ్యక్తి కన్నా అని కొనియాడారు. కన్నా అనుభవం టిడిపికి బలం చేకూరుస్తుందన్నారు. కన్నా లక్ష్మీనారాయణ చంద్రబాబుకు కృతజ్ఞతలు చెబుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం తెలుగు దేశంలో చేరానని తెలిపారు.తాను మొదటి నుంచి చంద్రబాబు నాయుడు కి వ్యతిరేకంగా పనిచేశానని అయితే ప్రస్తుతం రాక్షస పాలన



చంద్రబాబునాయుడుతో కన్నా లక్ష్మీనారాయణ, నక్కా అనందబాబు తదితరులు

2లో




లెవల్ క్రాసింగ్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

రైలు గేటు తెరిపించాలని రైతుల ఆందోళన

చినరావూరు - జంపని లెవల్ క్రాసింగ్ గేటు మూతతో పలుగ్రామాలకు ఇబ్బందులు : ఎపి రైతు సంఘం

2లో



విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సభ్యుల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం విస్తృత సమావేశం తాడేపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ లేళ్ల అప్పిరెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల యొక్క సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. విశ్వకర్మ భగవానుడు గాయత్రీమాత , బ్రహ్మం గారి ఆలయాల నిర్మాణం, విశ్వకర్మ నాలెడ్జ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు మరియు నిధులు మంజూరు చేయాలి అని కోరారు. ఈ సమస్యలపై స్పందించిన ముఖ్య అతిథి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తప్పకుండా విశ్వబ్రాహ్మణుల యొక్క సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహారావు, కోశాధికారి సింహాద్రి ధనుంజయచారి, కె సన్నాయి దాసు, ఏం మనోహర్, శివకోటి వాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె నంద మీరా ప్రసాద్ అధికార ప్రతినిధి వినుకొండ సుబ్బారావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దర్ల పాపయ్య, చారి, మహిళా కమిటీ చైర్మన్ అంగలకుటి సుశీల, 26 జిల్లాలకు సంబంధించిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి టిడిపిలో చేరిక

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్న జగన్‌ను గద్దె దించేందుకు టిడిపిలో చేరుతున్నట్టు తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగన్ రాష్ట్రాన్ని వ్యాపార కేంద్రంగా మార్చుకున్నారని సంక్షేమం అంటే చాక్లెట్ ఇచ్చి నక్లెస్ ఎత్తుకెళ్లడం కాదన్నారు. జగన్ ఏమన్నా భారతీ సిమెంట్ డబ్బులు తెచ్చి ఇస్తున్నాడా? రూ. 9 లక్షల కోట్లు అప్పులు చేసినా మరోవైపు చెత్తపైనా పన్నులువేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో అమరావతినే రాజధానిగా ఉంచుతాను అని చెప్పిన జగన్ తరువాత మాట మార్చి మూడు రాజధానులు అన్నాడని ఎద్దేవా చేశారు. మూడు రాజధానులకు నిరసనగా తాను ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాంతంలో దీక్ష చేశానని గుర్తు చేశారు. విశాఖ అభివద్ది చెందిన ప్రాంతం కాబట్టి అక్కడ దోచుకోవచ్చు అని విశాఖ రాజధాని అని జగన్ అంటున్నారని విమర్శించారు. ర్యాలీగా వెళ్లే ముందు టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, టిడిపి నాయకులు కె.శివరామయ్య, ఓంకార్, పి.శ్రీనివాసరావు, డి. రాజా మాస్టారు తదితరులు కన్నాను కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

శనగ రైతు డీలా

(మొదటి పేజీ తరువాయి)

వాపోతున్నారు. కనీసం క్వింటాలు 4 నుంచి 5 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేకపోవడం వల్ల నష్టాలు వస్తున్నాయి. వరి,పత్తి సాగు వల్ల పెట్టుబడి కూడా రాని పరిస్థితుల్లో చాలామంది రైతులు రెండో పంటగా అపరాల సాగు చేశారు. కొన్ని మండలాల్లో సాధారణ విస్తీర్ణం కన్నా సాగు తగ్గింది. అయినా ఈఏడాది ధరలు పెరగకపోగా తగ్గుతున్నాయి. రబీలో గుంటూరు జిల్లాలో శనగ 17 వేల ఎకరాల్లో , పెసర 24వేల ఎకరాల్లో, మినుము 11 వేల ఎకరాల్లో వేశారు. పల్నాడు జిల్లాలో శనగ 17 వేల ఎకరాలు, పెసర కేవలం 230 ఎకరాల్లో, మినుము వెయ్యి ఎకరాల్లో సాగు చేశారు. అలాగే ఖరీఫ్‌లో కూడా రెండు జిల్లాల పరిధిలో 40 వేల ఎకరాల్లో కంది సాగు చేయగా ప్రస్తుతం మార్కెట్‌లో నూతన దిగుబడులు వచ్చిఉన్నాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన శనగ, పెసర, మినుము ఉత్పత్తులు ప్రస్తుతం నూర్పిడి పూర్తిచేసుకుని మార్కెట్‌లోకి రాగా ధరలు తగ్గడంతో రైతులు డీలాపడ్డారు. అలాగే త్వరలో రబీ ఉత్పత్తులు కూడా మార్కెట్‌లో కి రానున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న దిగుమతులతో గుంటూరు, పల్నాడు జిల్లాలో అపరాల సాగు చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదు.

కన్న తల్లిని హతమార్చిన నిందితుడికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - గుంటూరులీగల్

దుర్వ్యసనాలకు డబ్బులు ఇవ్వలేదని తల్లిని రోకలి బండతో మోది హత్య చేసిన ఘటనలో నేరం రుజువైనందున నిందితుడుని జీవిత ఖైదు, జరిమానా విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ సుల్తాన్ తెలిపిన వివరాల ప్రకారం కాకుమాను మండలం వల్లూరు గ్రామానికి చెందిన ఈమని ప్రభాకరరెడ్డి (48) దుర్వ్యసనాలకు లోను కావడంతో ఏడాది క్రితం అతని భార్య పిల్లల్ని తీసుకుని గుంటూరులో నివాసముంటుంది. ఈ క్రమంలో తల్లి సీతామహాలక్ష్మి (65)తో కలసి వల్లూరులో నివాసముంటున్నాడు. రెండు పోర్షన్‌ల ఇంటిలో తమ్ముడు సుధాకరరెడ్డి కుటుంబంతో నివసిస్తున్నాడు. మరో పోర్షన్‌లో తల్లితో ఉన్న ప్రభాకరరెడ్డి నిత్యం డబ్బులుకోసం తల్లిని హింస పెడుతుండేవాడు. 2021 డిసెంబర్ 1వ తేదీ రాత్రి కూడా అతడు తల్లితో గొడవపడుతుండటం పక్క పోర్షన్‌లో ఉన్న తమ్ముడు సుధాకరరెడ్డి విని రోజు జరుగుతున్న తంతే కదా అని నిద్రపోయాడు.మర్నాడు ఉదయం 6గంటలకు సుధాకరరెడి బయటకు వచ్చే సమయానికి అన్న దుస్తులు రక్తపు మరకలతో ఉండటం, అతడు ఇంట్లో నుంచి వడివడిగా బయటికి వెళ్లి పోవడం గమనించి లోనికి వెళ్లి చూడగా తల్లి రక్తపు మడుగు లో మరణించి వుంది. వెంటనే సుదాకరరెడ్డి కాకుమాను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేయడంతో కేసు దర్యాప్తు చేశారు. డిసెంబర్ 4న పోలీసులు ప్రభాకరరెడ్డిని అరెస్టు చేశారు. తన తల్లిని రోకలి బండతో హత్య చేసినట్లు నిందితుడు ప్రభాకరరెడ్డి ఒప్పుకున్నాడు. దర్యాప్తు అనంతరం పొన్నూరు రూరల్ సిఐ పి ప్రభాకర్ రావు కోర్టు లో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు లో ప్రభాకర్ రెడ్డి పై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

రైలు గేటు తెరిపించాలని రైతుల ఆందోళన

చినరావూరు - జంపని లెవల్ క్రాసింగ్ గేటు మూతతో పలుగ్రామాలకు ఇబ్బందులు

ప్రజాశక్తి-తెనాలి

తెనాలి-రేపల్లె రైలు మార్గంలోని చినరావూరు-జంపని మధ్య మూసివేసిన లెవల్ క్రాసింగ్ గేట్‌ను తెరిపించాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి డిమాండ్ చేశారు. లెవల్ క్రాసింగ్ వద్ద రైతు సంఘం, కౌలు రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ లెవెల్ క్రాసింగ్ గేటు మూసివేతతలో నాలుగు మండలాల్లోని పది గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, పండిన పంటలు తరలించాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగ్గడిగుంటపాలెం, చినరావూరు, యడవూరు, జంపని, చక్రాయపాలెం, బుర్రిపాలెం గ్రామాలకు చెందిన రైతుల పొలాలకు వెళ్ళాలంటే దాదాపు ఏడెనిమిది కిలోమీటర్లు చుట్టుతిరిగి వెళ్ళాల్సివస్తోందన్నారు. రవాణా ఖర్చులు కూడా భారంగా పరిణమించాయన్నారు. రైల్వే, రెవెన్యూ అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. బొంతా ఆంజనేయులు మాట్లాడుతూ రైల్వే డిఆర్ఎం లాంటి ఉన్నతాధికారులూ సమస్యను పట్టించుకోవటంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాడిబోయిన వెంకటేశ్వరరావు, టి.వెంకటేశ్వర్లు, కరేటి వెంకట రమణ, బొంతా కోటయ్య, కావూరి వెంకటేశ్వర్లు, దొడ్డక సాంబయ్య, బొంతా రమణయ్య, నక్కా ప్రసాద్, బి.వెంకటేశ్వర్లు, టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

అగ్నివీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ



సమావేశంలో మాట్లాడుతున్న కల్నల్ పునీత్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ ఆర్మీ అగ్నివీర్‌లో వివిధ పోస్టుల భర్తీకి నూతనంగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ ఆఫీస్ కల్నల్ పునీత్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక శ్యామల నగర్‌లోని ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 8వ తరగతి, ఐటిఐ, 10వ తరగతి, ఇంటర్ విద్యార్హతతో 17 నుండి 21 ఏళ్ల వయస్సు కలిగిన అభ్యర్దుల నుండి అగ్నివీర్ టెక్నికల్, నాన్ టెక్నికల్, క్లర్క్, స్టోర్‌కీపర్, ట్రేడ్స్ మెన్ పోస్టుల నియామకాలకు 2023 మార్చి నుండి దరఖాస్తులు స్వీకరణకు నూతన పద్దతులు అమలు చేయనున్నట్లు తెలిపారు. అర్హత ఉన్నవారు మార్చి 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు అభ్యర్థి రూ.500లు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఇందులో ఆర్మీ 50 శాతం భరిస్తుదన్నారు. గుంటూరులో పది పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దేశంలో 176 ప్రాంతాలలో ఆన్లైన్ టెస్ట్‌లు నిర్వహిస్తామని, అభ్యర్దులు ఎంచుకొన్న ప్రాంతానికి వెళ్లి పరీక్ష రాయొచ్చన్నారు. సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ నెంబర్ 7996157222 సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో సుబేదార్ మేజర్ ఋషికేశ్ సింగ్ పాల్గొన్నారు.

నాట్కో సెంటర్‌కు కారు బహూకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



కారును బహుకరిస్తున్న డాక్టర్ జ్యోతి

గుంటూరు వైద్య కళాశాల బయో కెమిస్ట్రీ రిటైర్డు ప్రొఫెసర్ మట్టా జోజిరెడ్డి జ్ఞాపకార్థం కుమార్తె డాక్టర్ జ్యోతి కుటుంబ సభ్యులు గురువారం ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌కు టాటా ఎలక్ట్రికల్ కారును బహూకరించారు. ప్రతి సారి ఆసుపత్రికి రాలేని క్యాన్సర్ రోగులకు వారి ఇంటికే నర్సింగ్ సిబ్బంది, సోషల్ వర్కర్ వెళ్లి వైద్య సేవలు అందించడానికి ఉద్దేశించి ఈ కారును బహుకరించినట్లు దాత డాక్టర్ జ్యోతి అన్నారు. తొలి సారిగా నాట్కో క్యాన్సర్ సెంటర్ ద్వారా గుంటూరు నగరానికి 25కి.మీల దూరంలో క్యాన్సర్ ఉన్న రోగులకు , ఇంటి వద్దనే వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నాట్కో సమన్వయ కర్త అశోక్ కుమార్ తెలిపారు. ఆసుపత్రికి రాలేని రోగులకు సేవలు అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అన్నారు.ఈ సేవలు కోరుకొనే రోగులు హెల్ప్ లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆన్కాలజి విభాగాధిపతి డాక్టర్ శివరామ కృష్ణ, పి. జీ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్స్‌లో ఎస్టీ కమిషన్ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

మేరకు హాస్టల్‌ను తనిఖీ చేసినట్లు చెప్పారు. వారంలో ఐదురోజులు కోడిగుడ్డు ఇవ్వాల్సి ఉన్నా, అమలు చేయట్లేదని, ఆడపిల్లలు ఉన్న హాస్టల్‌లో బాత్రూమ్‌లకు తలుపులు కూడా సక్రమంగా లేవని, నీళ్ల పంపులు పనిచేయట్లేదని, డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని ఫిర్యాదులు అందాయన్నారు. కమిషన్ దష్టికి వచ్చిన సమస్యలను జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకు వెళ్ళటం జరుగుతుందన్నారు. అనంతరం మహిళాప్రాంగణంలోని గురుకుల పాఠశాల వసతి గహాన్ని సందర్శించారు. తర్వాత కొత్తపేటలోని కళాశాల విద్యార్థుల వసతి గహాన్ని శంకర్ నాయక్ తనిఖీ చేశారు. గదులలో అపరిశుభ్రవాతావరణం, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవటంపై వసతి సంక్షేమ అధికారి కోటేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల నిల్వలు నిర్వహణ సక్రమంగా లేకపోవటం, కిరాణా సామాన్లు రిజిస్టర్‌లో నమోదు చేయకపోవటం గమనించి, పూర్తి స్థాయిలో స్టాక్‌ను తనిఖీ చేసి నివేదిక అందించాలని తూర్పు మండల తహాశీల్దారు నగేష్‌కు సూచించారు. వసతి గహంలో మౌలిక సౌకర్యాలు లేవని, మరుగుదొడ్లు సక్రమంగా లేవని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం సక్రమంగా అందించట్లేదని, పలువురు విద్యార్థులు కమిషన్ సభ్యులకు తెలియజేసి, సమస్యలపై వ్రాతపూర్వకంగా పిర్యాదు అందించారు. దీనిపై గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాదికారులకు తెలియజేసి, విచారించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని శంకర్ నాయక్ విద్యార్దులకు హామీ ఇచ్చారు.



యర్రం నాయుడు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యర్రంనాయుడుకు నివాళి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పార్టీలో ఎంతో క్రమశిక్షణతో ఎదిగి ఎన్నో కీలక పదవులు అలంకరించిన యర్రం నాయుడు ఉత్తమ పార్లమెంటేరియన్ అని టిడిపి నాయకులు కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపి యర్రంనాయుడు జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యర్రంనాయుడు లేని లోటు పూడ్చలేనిదని, పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు జె.మహేష్, మహ్మద్ ఖుద్దూస్, .జి.ప్రసాద్, కె. ఏడుకొండలు, ఎం.విజయ్, జి. రాజా, కంచర్ల భూషణం, కె.గిరి, కన్నయ్య, కె.శ్రీనివాసరావు, గిరిగణేష్ పాల్గొన్నారు



మ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న అంబ్రహాంలింకన్

ఏఎన్‌యూ అంబేద్కర్‌చైర్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అబ్రహాంలింకన్

ప్రజాశక్తి-తెనాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చైర్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పట్టణానికి చెందిన డాక్టర్ కనపర్తి అబ్రహాంలింకన్ నియమితులయ్యారు. గురువారం విశ్వవిద్యాలయంలో బాధ్యతలు స్వీకరించినట్లు అబ్రహాంలింకన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునను , ఏఎన్‌యూ వైస్‌చాన్సిలర్ డాక్టర్ రాజశేఖర్‌ను, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ బట్టు నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు.



జూదరులను అదుపులోకి తీసుకున్న ఎస్ఐ ఆర్.రవీంద్రారెడ్డి

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - కొల్లిపర : మండలంలోని వల్లభాపురం గ్రామంలో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. వారి వద్ద నుంచి రూ.79,900 నగదు స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేసినట్లు కొల్లిపర ఎస్ఐ ఆర్ రవీంద్రారెడ్డి తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, కోడిపందాలు ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కుక్క దాడిలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్‌లో గురువారం ఓ మహిళపై కుక్క దాడి చేసింది. కరిచింది పిచ్చికుక్కో మంచికుక్కో తెలియక స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల పెనుమాక, ఉండవల్లి, తాడేపల్లి గ్రామాల్లో కుక్కలు వరుసగా దాడి చేసి ప్రజలను గాయపరుస్తున్నారు. కోళ్లను, మేకళ్లను కూడా తింటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంటిఎంసి అధికారులు చొరవ తీసుకుని కుక్కలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.



గాయాలు చూపుతున్న మహిళ



ప్రదర్శనలో పాఠ్యాంశాలను వివరిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు పాఠ్యంశాలపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి-తెనాలి

విద్యార్థులు పాఠ్యంశాలపై పట్టు సాధించాలని మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళికాంత్ అన్నారు. గురువారం స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్ పేరిట విద్యా వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. గణితం, ఆగ్లం, సైన్స్, సోషల్ పాఠ్యాంశాలపై విద్యార్థులు పాఠ్యాంశాలకు సంబందించిన నమూనాలను తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ పాఠ్యాంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలని, ప్రయోగాత్మకంగా పాఠ్యాంశాలను తెలుసుకోవాలన్న దోరణితో ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ పోయినవి

పల్నాడు జిల్లా కారంపూడి మండలం కారంపూడి గ్రామానికి చెందిన గంటా చిన సంజీవయ్య తండ్రి వెంకట్రావు అనువారి ఒరిజినల్ పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినవి. ఈనెల తొమ్మిదవ తేదిన పిడుగురాళ్ళ నుండి కారంపూడి బస్సులో వస్తుండగా పొరపాటున ఒరిజినల్ పొలం రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ జారిపోయినాయి దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.

గంటా సంజీవయ్య, కారంపూడి గ్రామం,
కారంపూడి మండలం, పల్నాడు జిల్లా 522614
ఫోన్: 8142863219

బహిరంగప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, భారత్ పేట '0' లైను అమరావతి రోడ్, డోర్ నెం:4-16-207, కాపురస్తులు నెమలికంటి నీలాంబరం, S/o.వీరయ్య గారిసూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు భార్య అయిన నెమలికంటి సుష్మా రాణి గారి పేరుతో గల గుంటూరు డి.,అమరావతి సబ్.డి., & గ్రామ డి.నెం: 126/2ఎ య.0-60శెంట్లు మింజువలె చ.గ.186లు ఖాళీ స్థలముకు సంబంధించిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం:3200/2015 ఎస్.ఆర్.ఓ.అమరావతిలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు మరికొన్ని డాక్యుమెంట్లను కవరులో పెట్టుకొని ది:15-02-2023 న జిరాక్స్ నిమిత్తం అరండల్ పేట కు ఆటోలో వెళ్ళుచుండగా సదరు డాక్యుమెంట్లు గల కవరు మార్గమధ్యంలో పోయినది. సదరు విషయమును అరండల్ పేటలోని జిరాక్స్ షాపు దగ్గర చూసుకొనగా కనిపించినందున వచ్చిన దారిలో తిరిగి ఎంత వెతికినను దొరికిండలేదు. కావున ఎవరికైనా నా క్లయింటు భార్య పేరుతో గల పై తెలిపిన డాక్యుమెంట్ యొక్క ఒరిజినల్ దొరికిన యెడల నాకు గాని,నా క్లయింటుకు గాని తెచ్చి ఇచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు డాక్యుమెంటును ఉపయోగించి ఏ విధమైన లావాదేవీలు, అన్యాక్రాంతములు చేసిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

జి.అశ్విని కుమార్,
అడ్వకేట్,గుంటూరు

IN THE COURT OF THE III ADDL.JUNIOR CIVIL JUDGE:: GUNTUR
O.S No: 529/2020

Between:
Thota Sai Dileep Kumar .... Plaintiff
And
Katta Parvathi & Another .....Defendants

To.
D-1:Katta Parvathi,W/o.Late Suri Babu,
D-2:Katta Satish,S/o.Late Suri Babu,Both are R/o. Door No:15-13-153,2nd lane Gandhi Nagar,Near R.T.C.Colony,Guntur,Guntur Dist.,

పై నెంబరు దావా లో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 14-03-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:14-03-2023

కళ్యాణం కృష్ణ మూర్తి,
వాది తరపు న్యాయవాది,
గుంటూరు.

JAGARLAMUDI CHANDRAMOULI COLLEGE OF LAW
JKC NAGAR, GUNTUR

SPOT ADMISSIONS

A few seats are available in 3 year and 5 year LL.B. courses
Spot Admissions on 25-02-2023
For admission contact Principal : 0863 - 2350930

V.Kuppu Swamy
Secretary & Correspondent

JAGARLAMUDI CHANDRAMOULI COLLEGE OF LAW
JKC NAGAR, GUNTUR

Admission Notification-2022 - Management Quota

Courses Offered	3 Year LL.B.	5 Year LL.B.
Total Seats	180	120
Management Quota	36	24
Qualitifcation	OC : 45% BC: 42% SC/ST 40% in Degree or its equivalent:	OC : 45% BC: 42% SC/ST 40% in Inter or its equivalent

Application forms for admission through Management Quota are available at the College. Admissions will be made on 25-02-2023 by 11 am.
For further details contact Principal : 0863 - 2350930

V.Kuppu Swamy
Secretary & Correspondent

నోటీసు

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A No.408/2020
O.S.No.117/2014

Between
మేదరమెట్ల వెంకటేశ్వర్లు ఇతరులు ... పిటిషనర్/వాది
V/S
కిలారు కొటేశ్వరరావు మరియు ఇతరులు ... ప్రతివాదులు/రెస్పాడెంట్లు

To
R4 : కిలారు అనిల్ కుమార్, తండ్రి: కొటేశ్వరరావు, అడ్రసు: అన్నవరం గ్రామం, రొంపిచర్ల మండలం, గుంటూరు జిల్లా.

మీకుపై కోర్టువారుఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు తేది.10-03-2023 న ఉదయం గం॥10:30ని॥ లకు, పై కోర్టులో స్వయంగా గాని లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపనలు ఉన్న యెడల తెలుపుకొనవలసియున్నది. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 10-03-2023

స్థలం:దరిశి
తేది:23-02-2023

జి.టి.శివశర్మ
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా, ఎ.పి
సెల్: 9505400327.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	1,15,799
మిర్చి ఎగుమతి	:	1,11,337
మిర్చి నిల్వ	:	87,374

మిర్చి ధరలు

రూపాయలలో

334	8000 - 20000
నెం.5	14500 - 21500
273	9500 - 19500
341	8000 - 22000
4884	10500 - 17500
సూపర్ -10	17100 - 9300
నాన్ ఎసి	
తేజ	7500 - 20500
బడిగి	10000 - 26000
దేవనూరు డీలక్స్	11000 - 23000
తాలుకాయలు	4500 - 12500

IN THE COURT OF THE MVACT CUM X ADDL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD
O.P.NO. : 2451 OF 2021

Between:
K.Venkateswarlu and others ...Petitioner
A N D
C. Venkateswarlu and another ...Respondents

To,
1. C.Koteswara Rao S/o. Venkateswarlu aged 52 years, occ. driver,
R/o: Rentachinthala village, and Mandal, Guntur district.

please take notice that the above petitoners have filed the case for grant of compensation for the death of K. Venkata Ramana Kumaraswamy, in a motor vehicle accident which occurred on 11-08-2020, under the limits of P.S. Gurazala Town. The above case is posted to 27-03-2023 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
K. ANAND REDDY
D. VENKAT RAMANA
Counsels for the petitioner
F.NO. 212 , Jamuna Towers,
Opp: Yashoda Hospital,
Malakpet, Hyderabad-500036

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: మార్కాపురం
ఓ.ఎస్. 423/2021

పెద్దపోగు విజయ్‌కుమమార్ ... వాది
వర్సెస్
దారివేముల దానియేలు మరియు ఒకరు ..... ప్రతివాదులు

టు,
డి.1. దారివేముల దానియేలు, తండ్రి: లేట్ జోషప్, ట్రేడర్, క్రిస్టియన్
డి.2. దారివేముల శాస్త్రి రత్నం, తండ్రి: లేట్ జోషప్, ట్రేడర్, క్రిస్టియన్
ఇద్దరి నివాసం: డోర్ నెం: 13-2-23, వెంకటరెడ్డి కాలనీ, నరసరావుపేట టౌన్, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావా నందు మీ పైన వాది దావాను దాఖలు చేసియున్నారు. ఈ దావా నందు మీకు కోర్టు వారి ద్వారా దావా సమనులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున ఘనమైన కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసినారు. కావున పై నెంబరు కేసు 10-03-2023వ తేదీన వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం 10::30 గంటలకు పై కోర్టులో హాజరై మీ యొక్క అభ్యంతరములు ఉన్నయెడల మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 10-03-2023 **ఆర్‌వి.నాగేశ్వరశాస్త్రి**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం**

యు/ఓ 21, రూలు 54(1ఎ)సిపిసి నోటుసు
అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇపి 59/2019
ఓస్ 60/2011

బిట్వీన్
అడ్డగడ వెంకటసుబ్బయ్య .... డి.హెచ్.ఆర్
వర్సెస్
1) రావుల అంజనీ దేవి భర్త నాగ ప్రసన్న బాబు వయస్సు, 34 సం కేరాఫ్ భీమనేని వెంకటేశ్వర్లు ఎన్ జి ఓ కాలనీ నరసరావుపేట, గుంటూరు జిల్లా.
2) రావుల లక్ష్మి తండ్రి నాగ ప్రసన్న బాబు 11 సం మైనర్ అయినందున గార్డియన్, 1 వ జె.డి.ఆర్ రెసిడెన్సి ఆఫ్ ఎన్.జి.ఓ కాలనీ నరసరావుపేట, గుంటూరు జిల్లా.
3) రావుల చిరంజీవి భర్త నరసింహారావు వయస్సు 65 సం రెసిడెన్సి ఆఫ్ చీమకుర్తి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా ...జె.డి.ఆర్స్

పై తెలిపిన ఈపిలో మీరు జె.డి.ఆర్ నెంబర్ 2 మరియు 3 గా ఉన్నారు. కానీ కోర్టు వారు పలు పర్యాయములు కోర్టు నోటీసులు ద్వారా తెలియజేసినారు. కానీ మీరు కాలయాపన చేస్తున్నందున పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. కావున మీరు 27.2.2023 వ తేది ఉదయం 10.30 నిముషాలకు మీరు కానీ మీ వకీలు ద్వారా కానీ కోర్టుకు హాజరు కావలసినది. లేని యెడల మీ మీద పరోక్షముగా తీర్పు చెప్పేదరు. ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది :27.2.2023

ఇట్లు
తమ విధేయుడు
గూడాల అంజిరెడ్డి
డి.హెచ్.ఆర్ తరపున అడ్వకేట్,
అద్దంకి

IN THE COURT OF THE BOMBAY CITY CIVIL COURT AT DINDOSHI BORIVALI DIVISION AT: DINDOSHI.
O.S. N.O 133 of 2022

Between:
M/s. Parekhplast India Pvt Ltd,
Through its Authorised representative
Mr. Ravi Shyam Purohit.
...Plaintiff.
AND
M/s. Maestria Paints India Pvt. Ltd & others.
...Defendants.

To,
M/s. Maestria paints India Pvt. Ltd,
A company duly registered under the provisions of Companies Act, 1956.
Mr. Pandu Ranga Vajramestty, The Managing Director of M/s. Maestria Paints Pvt. Ltd,
(Email: Pandu@maestriapaints.in)
Mr. V.Nageswara Rao The chief Executive Officer of M/s. Masteria Paints india Pvt.Ltd. (Email. nageshwar@maestria-paints.in) Main Road, Burdavan Gardens, Chandramoulinagar, Guntur, A.P - 522 007.
...Defendants No. 1 to 3.

Please take notice that the Plaintiff have filed Suit for Recovery an amount of Rs.3,03,203.65/- vide O.S.No.133 of 2022, against you in the court of Hon 'ble Bombay city civil court at Dindoshi Borivali division at Dindoshi, you are hereby summoned to appear in this court, in person or by a pleader on 08-03-2023 at 11-00. O. clock A.M., along with answer the same, failing which the matter will be decided in accordance of law.

//BY ORDER OF THE COURT//
Vijay P. Kadam
Advocate,
Thane, Maharastra.

రీసర్వే మండలాల్లో రైతుల ఫిర్యాదుపై ప్రత్యేకదృష్టి

ప్రజాశక్తి-పల్నాడుజిల్లా

పల్నాడు జిల్లాలో జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం పై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి రెవిన్యూ రికార్డ్స్ ల్యాండ్ సర్వేపై అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ 28 మండలాలకు గాను ఎన్ని గ్రామాల్లో భూ రక్ష పథకాల రీ సర్వే పనులు జరుగుతున్నా యి, ఎంత మేరకు ఈ కార్యక్రమం పూర్తి చేశారనే విషయాలపై సంబంధిత శాఖల అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ప్రధానంగా రీ సర్వే లో డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డ్స్,సర్వే స్టోన్ ప్లాంటేషన్, ప్రభుత్వ, ప్రైవేటు భూముల గుర్తింపు, భూ హక్కు పత్రాల పంపిణి అంశాలకు సంబంధించి పనుల పురోగతిపై ప్రస్తావించారు. పనుల్లో వెనుక బడిన మండలాలు వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వే జరుగు తున్న మండలాల్లో రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వెం టనే పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈ సర్వే కార్యక్రమాన్ని నిర వ్హిస్తున్న సర్వేయర్లకు అవసరమైన 12 రకాల వస్తువులతో


సమీక్షిస్తున్న కలెక్టర్ శివశంకర్

కూడిన కిట్స్ ను ఉపయోగించుకుని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



రాష్ట్రంలో నాల్గో స్థానంలో ఏరియా వైద్యశాల

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

రాష్ట్రంలోనే స్థానిక ఏరియా వైద్యశాల నాల్గోవ స్థానంలో, జిల్లాలో ద్వితీయ స్థానం పొందటం గర్వకారణమని ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ వెంకట్రావు అన్నారు. గురువారం స్థానిక వైద్య సిబ్బందితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విజయం ప్రతి ఒక్కరిదీ అంటూ సంతోషం వ్యక్తం చేశారు. రోగుల పట్ల ప్రతి వైద్యుడు సేవా భావంతో విధులు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు ఆసుపత్రి అభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్లే ఈ వైద్యశాలకు గుర్తింపు వచ్చిందన్నారు. ముఖ్యంగా ఆసుపత్రి అభివృద్ధికి మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కొత్త రామకృష్ణ, సయ్యద్ ఖాజా, ఆర్ఎంఒ శోభారాణి, వైద్యులు లక్ష్మణరావు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

పశు పోషణతో లాభాలు

ప్రజాశక్తి-ఈపూరు

పశు పోషణలో మెళకువలు పాటించడం ద్వారా మంచి లాభాలు పొందవచ్చని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి .శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని చిట్టాపురంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఏడాదికి ఒక దూడ పొందే విధానాన్ని పశుపోషకులకు వివరించారు. పశుసంవర్ధక శాఖ రాయితీతో అందజేస్తున్న సమీకృత దానాను వినియోగించడం ద్వారా పాల ఉత్పత్తిలో మంచి లాభాలు పొందవచ్చన్నారు. పశువులు, గొర్రెలు, మేకలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు 1962 నెంబర్ కు సమాచారం అందిస్తే అంబులెన్స్ ద్వారా వైద్య సేవలు అంది స్తారన్నారు. కార్యక్రమంలో ముప్పాళ్ళ పశువైద్యాధికారిని ఎం సునీత, పశుగణ సహాయకులు లింగా సాంబశివరావు పాల్గొన్నారు.



మూడు రోజుల్లో పైప్ లైన్ పునరుద్ధరిస్తాం

ప్రజాశక్తి-ఈపూరు

పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఈపూరులోని బీసీ వసతి గృహాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఆర్ఎస్ సురేష్ గురువారం సందర్శించారు. బీసీ వసతి గహాన్ని బుధవారం రాత్రి జెసి శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేయడంతో మరుగుదొడ్లు, స్నానం చేసేందుకు నీటి కుళాయిలు, సరిపడా లైటింగ్,ఫ్యాన్లు లేక అవస్థలు పడుతున్నామనే సమస్యలతో వారు వాపోయారు. దీనిపై స్పందించిన జెసి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో తహాశీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్, ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు వసతి గృహంలో మరమ్మతులకు గురైన పైపు లను పరిశీలిం చారు. మూడు రోజుల్లో పైపులైన్ పనులను పూర్తి చేసి నీటి సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. ఆయనతో పాటు డిఈ ఆర్ఎల్ హెచ్ కుమార్‌రాజ్, ఏఈ మల్లికార్జునరావు, పంచాయతి కార్యదర్శి రమేష్ ఉన్నారు.



పల్నాడులో బాల్యవివాహాలు ఎక్కువయ్యాయి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి

ప్రజాశక్తి-కారెంపూడి

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పల్నాడు ప్రాంతంలోనే బాల్యవివాహాలు ఎక్కువ అయ్యాయని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ టీచర్లు, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడంలో రాష్ట్రంలోని పల్నాడు ప్రాంతం రెండో స్థానంలో ఉందన్నారు. ఇప్పటివరకు బాల్య వివాహాలపై రాష్ట్రంలో ఒక కేసు కూడా నమోదు కాలేదని చెప్పారు. పిల్లలు లేనివారు పిల్లల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 30 వేల దరఖాస్తులు వచ్చాయని అన్నారు. బాల్య వివాహాలపై పోక్సో యాక్టు అమల్లో ఉందన్న విషయం ఇప్పటివరకూ అధికారులు గుర్తించకపోవడం వాళ్ళ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చే జీవోలను కూడా సక్రమంగా అమలు చేయ కుండా శిశు సంక్షేమ అధికారుల పర్యవేక్షణ కరువైందని మండిపడ్డారు. బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టి బాలలకు స్వేచ్ఛను ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రు లను కోల్పోయిన పిల్లలకు వారి భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, కేంద్ర ప్రభు త్వం మరో రూ.10 లక్షల వరకు నిధులు కేటా యించాల్సి ఉందని చెప్పారు. 2016 పేరా యాక్ట్ ప్రకారం పిల్లలను దత్తతకు తీసుకోవచ్చ న్నారు. సమావేశంలో జిసిడిఒ రేవతి, తహ శీల్దార్ శ్రీనివాస్ యాదవ్, సిఐ దార్ల జయ కుమార్,ఎంఈఓ నాగయ్య, డిప్యూటీ తహశీల్దార్ కీర్తి స్రవంతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నయోమి పాల్గొన్నారు.



ప్రజల ఆదరణ ఉంటే ఎక్కడికైనా బస్సులు

ఆర్‌టిసి ఎం.డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-మాచర్ల

ఆర్‌టిసి ప్రభుత్వ రంగ సంస్థ అని, ప్రజలు ఆదరించి సహకరిస్తే ఎక్కడికైనా బస్సులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆర్‌టిసి ఎండి ద్వారకా తిరుమలరావు అన్నారు. గురువారం మాచర్లకు వచ్చిన ఆయన ఆర్‌టిసి బస్టాండ్, డిపోను సందర్శించిన అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన బస్టాండ్ ఆవరణలో విలేకరులతోమాట్లాడుతూ లాభాలు వచ్చే అన్ని రూట్లలో బస్సులు నడుస్తున్నట్లు వివరించారు. సామాజిక బాధ్యతగా లాభాలు రాని కొన్ని ప్రాంతాలకు కూడా బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్లలో మంచినీటి వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు చేస్తామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తిరుమలరావు వెంట డిపో మేనే జరు పిచ్చయ్య ఉన్నారు. ఇదిలా ఉండగా, మాచర్ల ఆర్‌టిసి డిపో పరిధిలో పని చేస్తున్న ఒక వ్యక్తి, మరో మహిళ కలిసి తమ వద్ద రూ.30 లక్షలను తనను మోసం చేసి తీసుకున్నారని తెలంగాణలోని మధిరకు చెందిన మహిళ ఆరోపిం చింది. ఆమె తన బంధువులతో కలిసి ఆర్‌టిసి ఎండిని కలిసి తన ఆవేదనను వ్యక్తం చేసింది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, తాము కూడా విచారణ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి-పెదకూరపాడు

చిరుధాన్యాలను ఆహారంలో వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకోవచ్చునని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మార్కండేయ రెడ్డి సూచించారు. మండలంలోని తాళ్లూరులో చిరు ధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ సమయంలో, తక్కువ పెట్టుబడితో చిరుధాన్య పంటలను పండించుకోవచ్చున్నారు. చిరుధాన్యాల ఉత్పత్తులను వారే మార్కెట్లో ఉప ఉత్పత్తులుగా తయారుచేసి అమ్ముకోవడానికి రుణం మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ సాంబిరెడ్డి, డిడిఎ శివకుమారి, డిపిఎం అమలకుమారి, పెదకూరపాడు వ్యవసాయ శాఖ అధికారి శాంతి, ముప్పాళ్ళ ఎఒ అరుణ, సిబ్బంది పాల్గొన్నారు. పెదకూరపాడులో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న మిరప పంటను కుర్రి సాయి మార్కొండారెడ్డి, ఐ.మురళి , కె.అమల కుమారి , శివ కుమారి గురువారం పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన మిరప పంట పొలాలను సందర్శించారు. రైతు కిషోర్ అనుభవాలను వారు తెలుసు కున్నారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా మిరప పండించడం సమాజానికి, రైతులకు మేలు జరుగు తుందని చెప్పారు. ప్రతి రైతు తనకున్న పొలంలో కొంత భాగమైన ప్రకతి వ్యవసాయం సాగు చేయాలని సూచించారు.





చిరు వ్యాపారులకు అండగా 'రోటరి'

ప్రజాశక్తి-మాచర్ల

చిరు వ్యాపారులకు ఉపాధి కల్పించేందుకు రోటరీ క్లబ్ అండగా ఉంటుందని సీనియర్ రోటేరియన్ డాక్టరు రామకోటయ్య అన్నారు. రోటరీ క్లబ్ ఆప్ మాచర్ల, మంగళగిరి, హైదరాబాద్ డెక్కన్ క్లబ్‌లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవా కార్యక్రమం గురువారం మాచర్ల పట్టణంలో జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ ఆడిటర్ మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సేవా కార్యక్రమంలో 10 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ రొటేరియన్ డాక్టరు రామకోటయ్య మాట్లాడుతూ రోటరీ విద్యా, వైద్య రంగాలతో పాటు చిరు వ్యాపారు లను ఆదుకునేందుకు కూడా ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మాచర్ల టౌన్‌కు చెందిన పేదలకు తోపుడు బండ్లను ఉచితంగా అందజేసి వారి ఉపాధికి తోడ్పాటు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎం.నాగేశ్వరరావు పి.నంసింహారావు, జెవికెఎస్ ప్రసాదు, నాగూరువలి, బి.రాజా, చిరు వ్యాపారులు షేక్ బాబు, రంజాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

కేరళ తరహా రుణ విమోచన చట్టం చేయండి

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - విస్తృత ప్రచారంలో నాయకుల పిలుపు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, కర్షకులు ఏప్రిల్ 5 న ఢిల్లీలో తలపెట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. గురువారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం బైపాస్ వద్దగల ప్రజాసంఘాల కార్యాలయంలో రైతు, కౌలు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు కొట్టే కరుణాకర రావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జొన్నా శివశంకర్ మాట్లాడుతు నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే మూడు నల్ల చట్టాలను తెచ్చారని ఆయన అన్నారు. ఈ నల్ల చట్టాలు రద్దు కోసం సంవత్సరం కాలం పాటు ఢిల్లీ సరిహద్దుల వద్ద వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన జరిగిందని ఆయన అన్నారు. చారిత్రాత్మకమైన రైతు ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం తలొగ్గి, నల్ల చట్టాలను రద్దు చేసిందని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఇచ్చిన మద్దతు ధరల చట్టం, విద్యుత్ సంస్కరణ చట్టాలను తుంగలో తొక్కి, మరల దొడ్డి దారిన రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టే ప్రక్రియను రద్దు చేయాలని అన్నారు. కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తేవాలని, రైతాంగం అప్పులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై కేశవరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, ఎస్.కె ఎర్ర ఫేర్, బి శివారెడ్డి, బి గోపాల్ రెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు గుడిసె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



వడ్డేశ్వరంలో రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్



మంగళగిరిలో మాట్లాడుతున్న నన్నపనేని శివాజి

ప్రజాశక్తి - మంగళగిరి : కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ పిలుపిచ్చారు. గురువారం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో ఆటో డ్రైవర్ యూనియన్ విస్తృత సమావేశంలో శివాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన రోడ్డు టాక్సును వెంటనే ఉపసంహరించాలని, రవాణా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోలు డీజిల్ ధరలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని, ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వలన రవాణా రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జరిగే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, ఎం రవి, ఎం భాగ్యరాజు పాల్గొన్నారు.

బిజెపి పాలనలో దళితులపై దాడులు

ప్రజాశక్తి - మంగళగిరి : మోడీ నాయకత్వంలోని మనువాద మతోన్మాద బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద దాడులు పెరుగుతున్నాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రవిబాబు అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం గుంటూరు జిల్లా కమిటీ సమావేశం గురువారం మంగళగిరిలోని ప్రజాసంఘాల కార్యాలయంలో జై నవీన్ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా దళితుల మీద దాడులు తీవ్రంగా పెరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, దళితులు, బలహీనవర్గాలు, గిరిజనులు, ఇతర పేద ప్రజలకు మనుధర్మ శాస్త్రం ఎటువంటి హక్కులు లేకుండా చేసిందని అన్నారు. ఇటువంటి మనుధర్మం శాస్త్రాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తగులబెట్టి సమాజంలో ఉన్న దాని మూలాలను నిషేధిస్తూ, బాధితులకు హక్కులను కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. మోడి నాయకత్వంలో ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మనుధర్మ శాస్త్ర భావజాలాన్ని ప్రజల్లో విస్తతంగా ప్రచారంలోకి తీసుకెళ్తూ ఆ గ్రంధాన్ని తిరిగి ప్రచురించి ప్రచారం చేయడమంటే భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగం కల్పించిన హక్కులను కించపరచడమేనని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ అధిపతులకు అమ్మడం ద్వారా భారత రాజ్యాంగం సామాజిక తరగతులకు కల్పించిన రిజర్వేషన్లను లేకుండా చేస్తూ దేశ ప్రజల సంపదను కార్పొరేట్ అధిపతులకు దోచిపెడుతున్నాడని విమర్శించారు. ఇటువంటి విధానాలను వ్యతిరేకిస్తూ బారతరాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి, మనుధర్మ శాస్త్ర భావజాల వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రచారంలో కెవిపిఎస్ కార్యకర్తలు ముందుండి కలిసి వచ్చే వారిని కలుపుకుంటూ ముందుకు సాగాలని కోరారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ నల్లపు కిషోర్, జిల్లా నాయకులు వై కమలాకర్, బి స్వామినాథన్, కే స్టాలిన్ న్ తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి సమావేశంలో మాట్లాడుతున్న గంజిమాల రవిబాబు

27న తెనాలిలో సిఎం సభ

ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి మేరుగ నాగార్జున, తలశిల రఘురాం

అధికారులతో కలెక్టర్ వేణుగోపాలరెడ్డి సమావేశం

ప్రజాశక్తి-తెనాలి/తెనాలిరూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఈనెల 27న తెనాలి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. బహిరంగ సభ, హెలిప్యాడ్ ప్రాంతాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసన మండలి సభ్యులు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, తెనాలి శాసన సభ్యులు అన్నా బత్తుని శివకుమార్, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ గురువారం పరిశీలించారు. హెలిప్యాడ్ కొరకు కవి రాజు లే అవుట్ లో స్థలాన్ని, సభా ప్రాంగణం కొరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మార్కెట్ కమిటీ పరిపాలన భవనంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి చర్చించారు. జరిగింది. హెలిప్యాడ్ వద్ద గ్రీన్ రూమును, టెంట్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. అలాగే బారికేట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులకు కార్యక్రమం గురించి తెలియజేయాలని, రైతులు సభకు వచ్చి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సభా ప్రాంగణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పోలీసు వారు బందోబస్తు, వాహనాల పార్కింగ్, రోప్ పార్టీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ రైతు భరోసా, పియం కిసాన్ మూడవ విడత ఆర్థిక సాయంకు సంబంధించి మరియు ఇటీవల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ అందించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 27 వ తేదీన అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసే సభలో పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ వెంకట నారాయణ, డిఆర్డిఏ పీడీ హరిహరనాథ్, ఎస్.సి ఆర్ అండ్ బి నిర్మల, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రావణ్ కుమార్, తెనాలి డిఎస్పి స్రవంతి రాయ్, తహశీల్దార్ కే. రవిబాబు, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, ఎంపీడీవో విజయ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సభాప్రాంగణాన్ని పరిశీలించిన తలశిల రఘురాం, మంత్రి నాగార్జున, ఎమ్మెల్యే శివకుమార్, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

గుంటూరు తూర్పులో నేడు, రేపు తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

సంగం జాగర్లమూడి నుండి గుంటూరు నగరానికి త్రాగునీరు సరఫరా జరిగే పైప్‌లైన్ శలపాడు, సుద్దపల్లి డొంక వద్ద ఏర్పడిన లీకుల వలన సరఫరా తక్కువగా జరుగుతుందని, కావున ఎల్‌ఎల్‌ఆర్ పరిధిలో త్రాగునీటి సరఫరా పూర్తిగా జరగట్లేదని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. పైప్‌లైన్ లీకుల మరమ్మతుల పనులు శుక్రవారం చేపట్టి, శనివారం పూర్తి చేయటానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కావున మరమ్మతు పనుల్లో భాగంగా 24, 25 తేదీల్లో ఎల్‌ఎల్‌ఆర్, ఎల్‌బి నగర్ పరిధిలో పూర్తిగా, బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పరిధిలో కొన్ని ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నగర కమిషనర్ తెలిపారు.

ఉండవల్లిలో ప్రతి ఇంటికీ కృష్ణానది నీళ్లు

ప్రజాశక్తి-తాడేపల్లి : రాజధానిలో భాగమైన ఉండవల్లిలో ప్రతి ఇంటికీ కృష్ణానది నుండి మంచినీరు అందిస్తామని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చెప్పారు. గురువారం ఉండవల్లి సెంటర్ జామాయిల్ తోట సమీపంలోని గుంటూరు ఛానెల్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న హెచ్‌డి పైపులైన్ పనులను ఆయన పరిశీలించారు. 160 ఎంఎం పైపులైన్ ద్వారా సమృద్ధిగా మంచినీరు గ్రామస్తుల ఇళ్ల ముందుకు చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయన వెంట అధికారులు, పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

1 నుంచి రాజధాని వాలంటీర్లకు పెన్షన్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లోని వాలంటీర్‌లకు మార్చి 1 నుంచి నెలవారీ అమరావతి సామాజిక పెన్షన్ రూ 2,500లు ప్రభుత్వం చెల్లించనుంది. అమరావతి రాజధానిలో భూమిలేని పేదలకు గత ప్రభుత్వం ప్రతినెలా ఫెన్షన్ రూ 2,500లు చెల్లించేలా నిర్ణయం తీసుకుంది. వైసిపి అధికారంలోకి వచ్చాక వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేసింది. వారికి ప్రతి నెలా రూ 5 వేలు చెల్లిస్తుంది. అయితే రాజధాని గ్రామాల్లో ఉన్న భూమిలేని నిరుపేదలైన వాలంటీర్‌లకు ఫెన్షన్ రూ 2,500లను నిలిపివేసింది. వాలంటీర్ లను ఉద్యోగులుగా పేర్కొంటూ 2,500లు ఫె న్షన్ నిలిపివేయడంతో వాలంటీర్లు తీవ్ర అసంతప్తి కి గురయ్యారు. తమకు ఇచ్చే రూ 5 వేలు ఏమాత్రం సరిపోవని, రాజధానిలో భూమిలేని తమకు ఇచ్చే రూ 2,500లు ఫెన్షన్ ను నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కావాలని వాలంటీర్లు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల రాజధాని లోని రాయపూడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వెల్ నెస్ సెంటర్ ను పరిశీలించేందుకు వచ్చిన పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మిని వాలంటీర్లు కలిసి ఫెన్షన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో శ్రీలక్ష్మి సమస్యను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ముఖ్యమంత్రి ఆమోదంతో రాజధాని గ్రామాల్లోని సుమారు 200 మంది వాలంటీర్లకు మార్చి 1 నుంచి అమరావతి ఫెన్షన్ అందజేయడం జరుగుతుందని శ్రీలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా నేడు సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-తెనాలి: కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా సీపీఎం, సిఐటియూ, రైతు సంఘం తెనాలి కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పది గంటలకు మహాత్మాగాంధీ మున్సిపల్ మార్కెట్ ఎదుట 'కార్పోరేట్లకు వరాలు-ప్రజలపై భారాలు' అన్న నినాదంతో ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి తెలిపారు. ప్రజలు పాల్గొని దర్నాను జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

రేపటితో ఇ-కెవైసికి ఆఖరు


ప్రజాశక్తి దుగ్గిరాల

2023 రబి సీజన్ కు పంట నమోదు చేయించుకున్న రైతులు వెంటనే సమీప ఆర్‌బికెలో ఈ కేవైసీ చేయించుకోవాలని ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి ఏ శ్రీనివాసరావు రైతులను కోరారు. దూర ప్రాంతంలో ఉన్నవారు ఆధారకు ఫోన్ నెంబర్ లింక్ చేయించుకొని ఓటీపీ ద్వారా ఈ కేవైసీ చేయించుకోవచ్చునన్నారు.లేని పక్షంలో ప్రభుత్వం అందించే సమక్షేమ పథకాలు విపత్కర పరిస్థితి ఏర్పడినట్లయితే పంట నష్టం పరిహారం కోల్పోతారన్నారు. 25వ తేదీతో గడువు ముగుస్తుందని తెలిపారు.

అమరావతిలో నేడు ధర్నా

ప్రజాశక్తి-అమరావతి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా సిపిఎం పిలుపు మేరకు శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ కార్యదర్శి బి.సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాలో ప్రతి పక్ష పార్టీల నాయకులు, సిపిఎం నాయకులు, కార్య కర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



వైసిపి బిసి విభాగం అధ్యక్షునిగా చిన్న శ్రీను

ప్రజాశక్తి-అచ్చంపేట

పల్నాడు జిల్లా వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షునిగా అచ్చంపేటకు చెందిన సాతర్ల చిన్న శ్రీనివాసరావుని నియమించారు. ఈ సందర్భంగా అచ్చంపేట మండల వైసిపి కన్వీనర్ చిలకా చంద్రయ్య హర్షం వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌కు, స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకర్రావుకు, మండల వైసిపి నాయకులకు అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు.చిన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అన్ని వర్గాల వారిని కలుపుకుపోతానని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఆయనకు పార్టీ నాయకులు అభినందనలు తెలిపి, ఘనంగా సత్కరించారు. సమావేశంలో అచ్చంపేట బిసి సెల్ అధ్యక్షుడు రామచంద్ర బాబు, సర్పంచ్ కంబాల వీరబాబు. ఎంపిపి భూక్య కృష్ణ నాయక్, వైస్ ఎంపిపి జి. నరసింహారెడ్డి,సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి ఎలమందయ్య తదితరులు పాల్గొన్నారు.



అమరేశ్వరుడి ఆదాయం రూ.41 లక్షలు

ప్రజాశక్తి-అమరావతి

స్థానిక శ్రీ బాల చాముండిగ సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు భక్తులు హుండీలలో సమర్పించిన కానుకల ద్వారా 41 లక్షల 3 వేల 492 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యవాహన అధికారి సునీల్ కుమార్ తెలిపారు. గురువారం దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మహాశివరాత్రి ఉత్సవ అధికారి డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయంలోని అన్ని హుండీలను తెరిచి భక్తుల సమక్షంలో లెక్కించటం జరిగిందని ఆయన తెలియజేశారు. వివిధ రకాల స్వామివారి సేవ టికెట్ల ద్వారా రూ.14,56,117, హుండీల ద్వారా రూ.26,06,510, అన్న దానం హుండీ ద్వారా రూ. 42,065 ఆదాయం వచ్చిందని తెలిపారు.

నేడు బొగ్గరం తిరుణాళ్ళ

ప్రజాశక్తి-ఈపూరు: మండలంలోని బొగ్గరంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాల శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గురువారం తెలిపారు.తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టి నట్లు ఎస్సై విప్పర్ల వెంకట్రావు తెలిపారు.

21,29 వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-మాచర్ల

ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో తమ కృషి కొనసాగుతుందని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని 21, 29 వార్డుల పరిధిలో డ్రైనేయిజి, కల్వర్టుల నిర్మాణ పను లను గురువారం ప్రారంభించారు.

ఈ మేరకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామ క్రిష్ణారెడ్డి ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు అవసరమైన పనులను పూర్తి చేసేం దుకు కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో కౌన్సిలర్స్ షేక్ సుభాని, పోలా శ్రీనివాసరావు, ముదిశెట్టి శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ జలీల్, యరబోతుల శ్రీనివాసరావు, మున్సిపల్ డిఇ, ఎఇ తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి తదితరులు

బుద్ధవనం సందర్శించిన ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్

ప్రజాశక్తి-విజయపురిసౌత్

అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ టూరిజం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనంను గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.ద్వారకా తిరుమలరావు సందర్శించారు. బుద్ధ వనం చేరుకున్న వీరికి బుద్ధ వనం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఆ తరువాత బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరిత వనం, ధ్యానవనం ,జాతక పార్కు ,స్థూప పార్కులను సందర్శించారు. అనంతరం మహాస్థూపాన్ని సందర్శించి అంతర్భాగంలోని ధ్యాన మందిర నిర్మాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనం సందర్శన తనకెంతో చక్కటి అనుభూతిని అందించిందని, కృష్ణానది తీరాన పచ్చని వాతావరణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనం దేశ ,విదేశీ పర్యాటకులను ఆకట్టు కుంటుందని అన్నారు. బౌద్ధ వారసత్వ శిల్ప సంపదను ఇంత గొప్పగా నిర్మించిన తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యను ప్రత్యేకంగా అభినం దించారు. బుద్ధ వనం



ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య సూచన మేరకు విజయవాడ నుండి నాగార్జునసాగర్ వరకు వారాంతరం ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ బస్సు సౌకర్యాన్ని త్వరలోనే కల్పించనున్నట్లుగా తెలిపారు .వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం నిర్మాణ విశేషాలు వివరించారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఈడి బ్రహ్మానంద రెడ్డి, డీఎస్పీ జయరాం ప్రసాద్, సీఐలు షమీముల్లా, బాలకృష్ణ ,విజయపురి సౌత్ ఎస్సై అనిల్ కుమార్ రెడ్డి, బుద్ధవనం పర్యవేక్షకులు నరసింహారావు ,విష్ణు తదితరులు ఉన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో గురువారం 3వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి వారికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి బి.శ్రీనివాసరావు, జడ్పిటిసి మల్లుస్వామి, సర్పంచ్ ముక్కా సౌడయ్య సొసైటీ చైర్మన్ జి.సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ పరిమళ ఏసోబు, యార్డ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

'సత్తెనపల్లి నుండే పోటీ చేస్తా..'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



రెంటపాళ్ల లో మాట్లాడుతున్న కోడెల శివరాం

వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి నుండి పోటీ చేయడం ఖాయమని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం చేశారు. మండలం లోని రెంటపాళ్ళలో గ్రామటిడిపి ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహా విష్కరణ కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. కోడెల విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శివ రాం మాట్లాడుతూ ఊసరవెల్లి రాజ కీయాలు తమ కుటుంబానికి చేత కావని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున సత్తెనపల్లి నియోజక వర్గం నుండి తాను పోటీ చేస్తానని, తన గెలుపును చంద్రబాబు నాయుడు, లోకేష్ లకు బహుమతిగా అందజేస్తానని అన్నారు.

సిపిఎస్ ను రద్దు చేయాలంటూ ధర్నా

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



ప్రజా సంకల్ప యాత్రలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఏపిటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపా ధ్యాయులు గురువారం ధర్నా నిర్వహించారు. సత్తెనపల్లి ఏపిటిఎఫ్ కార్యాలయం నుండి తాలూకా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బొర్రా శ్రీనివాసరావు,జిల్లా ఉపాధ్యక్షులు సాయి లక్ష్మి ,కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జోసఫ్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేతలకు అలవాటే..: చదలవాడ

ప్రజాశక్తి-నరసరావుపేట

టిడిపి మండల అధ్యక్షుడు బాలకోటిరెడ్డి హత్యతో తనకు సంబంధం లేదని, పమ్మి వెంకటేశ్వరరెడ్డికి అండగా ఉండలేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆత్మ సాక్షిగా త్రికోటేశ్వరుని సన్నిధిలో ప్రమాణం చేస్తావా అంటూ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఓటమి భయంతో వైసిపి హత్యారాజకీయలకు పాల్పడు తోందని,పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని తన ఇష్టం వచ్చినట్లు ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని ఆరో పించారు. అసత్య ఆరోపణలు చేయ డంలో గోపిరెడ్డి దిట్ట అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తల పై తప్పుడు కేసులు పెట్టి ఏకగ్రీవంగా ఎంపిపిని ఎన్నుకున్నారని వ్యాపారుల దగ్గర కమీషన్లు వసూలు చేస్తున్నారని జిల్లా ఎస్పీ చేత వ్యక్తిగత కారణాలతో హత్య జరిగిందని చెప్పించారని, శవ రాజకీయాలు చేసేది వైసీపీ కేరాఫ్ అన్నారు. తండ్రి మరణంతో సీఎం కుర్చీ కోసం సంతకాల సేకరణ చేసిన దగ్గర నుండి బాబాయి గొడ్డలి పోటును గుండెపోటుగా చిత్రీకరించింది వైసిపి అన్నారు. వైద్యం వికటించి బాలకోటిరెడ్డి మతి చెందారని ఎమ్మెల్యే మాట్లాడడం సరికాదన్నారు. టిడిపోలో ప్రజా సంక్షేమం కోసం పోరాటం తప్ప అంతర్గత విభేదాలకు తావులేదన్నారు. ఎమ్మెల్యే విసిరిన సవాలు మేరకు బహిరంగ చర్చకు సిద్ధమేనని అన్నారు.

'చంద్రబాబు మెప్పుకోసమే పట్టాభి దొంగ నాటకాలు'

ప్రజాశక్తి-అమరావతి

తెలుగుదేశం పార్టీ అధినేత, పార్టీ నాయకుల మెప్పు కోసం టిడిపి నాయకులు పట్టాభి దొంగ నాటకాలు ఆడుతున్నారని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్, హష్మి, అమరావతి మం డల సచివాలయాల కన్వీనర్ భవిరిశెట్టి. హనుమంతురావు విమర్శించారు. గురు వారం మండల కేంద్రమైన అమరావతి లోని శాంతి ధామము అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన రాష్ట్రంలో జగన్ ప్రభం జనాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. సమా వేశంలో జిడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కోట హరిబాబు, పార్టీ నాయకులు కొండవీటి కోటేశ్వరరావు, ఆలా లక్ష్మీనారాయణ, నండూరి. కరుణ్ కుమార్(బన్ను) ఎం డ్రాయి సర్పంచ్ నాయుడు రాంబాబు, మల్లాది సర్పంచ్ వెంప నాగమణి వాసు పాల్గొన్నారు.

'సామాజిక న్యాయం వైసీపీ విధానం'

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంచుకున్న, ఆచరిస్తున్న విధానమని వైసిపి పట్టణ పార్టీశ్రేణులు అన్నాయి.స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ నాయకులు సిహెచ్ సాంబశివరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ సామాజిక న్యాయం పాటించి, ఆచరించారనడానికి ఉదాహరణ ఇటీవల ప్రకటించిన శాసన మండలి సభ్యుల జాబితాయేనని అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు చైర్మన్ గా ఎంపికైన, యువన్యాయవాది పెండం బాబురావు ఈ నెల 26న ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజవంతం చేయాలని కోరారు. పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నియమితులైన అచ్యుత శివ ప్రసాద్‌ను ఈ సందర్భంగా సత్కరిం చారు.



ప్రమాద నియంత్రణ మాక్ డ్రిల్

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని డోగిపర్రు జోసిల్ కంపెనీలో గురువారం ముందస్తు ప్రమాద నియంత్రణ మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. ఫ్యాక్టరీలలో భద్రత తనిఖీలలో భాగంగా గుంటూరు జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి ఎం.వి శివకుమార్ రెడ్డి జోసిల్ కంపెనీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కర్మాగారంలో పలు విభాగాలలో భద్రతా ప్రమాణాలపై కంపెనీలో పనిచేసే కార్మికులు మాక్ డ్రిల్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమములో మేడికొండూరు తహశీల్దార్ జి. కరుణ కుమార్, పోలీస్, వైద్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వెల్డింగ్ మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి -మంగళగిరి

చేతి వృత్తులు చేసుకునే వారికి సహాయం అందించేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో స్వయం శక్తి పథకాన్ని ప్రవేశపెట్టారు. అందులో భాగంగా గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో 13వ వార్డుకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు వెల్డింగ్ మిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అబ్దుల్ మజీద్, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, దామర్ల రాజు, టిడిపి పట్నం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులుగా మునగాల

ప్రజాశక్తి మంగళగిరి



మునగాల మల్లేశ్వరరావు

వైసిపి చేనేత విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షులుగా మంగళగిరి పట్టణానికి చెందిన మునగాల మల్లేశ్వరరావును ఆ పార్టీ నియమించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి గురువారం ఆదేశాలు వచ్చినట్లుగా ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న గంజి చిరంజీవి

సీఎం జగన్ బీసీల పక్షపాతి

ప్రజాశక్తి-మంగళగిరి

బీసీల పక్షపాతి సీఎ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. గురువారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ సీఎం చేయని విధంగా బీసీలకు ఎస్సీలకు, ఎస్‌టి లకు, మైనార్టీలకు రాష్ట్ర పరిపాలనలో పదవులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. పోతుల సునీత పద్మశాలి కాదని, చేనేత కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వడం జరిగిందని అన్నారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎం. మల్లేశ్వరరావు, వైసిపి నాయకులు ఎండి ఫిరోజ్, ఎ. రాజేష్ పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ మరమ్మతులు వేగవంతం చేయాలి

- మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు



స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలిస్తున్న మేయర్, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

యన్‌టిఆర్ స్విమ్మింగ్ పూల్‌కు త్వరితగతిన మరమ్మతులు నిర్వహించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు తెలిపారు. రవీందర్ నగర్‌లోని ఎన్‌టిఆర్ స్విమ్మింగ్ పూల్‌ను మేయర్ సందర్శించి, అక్కడ జరుగుతున్న మరమ్మతుల పనులు పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ స్విమ్మింగ్‌పూల్ పరిసరాలను, ఫిల్టర్ ప్లాంట్‌ను, ఫౌంటైన్ లైటింగ్‌ను పరిశీలించారు. మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం నాటికి స్విమ్మింగ్ పూల్‌లో అన్ని మరమ్మతులు నిర్వహించి, అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఫిల్టర్ ప్లాంట్, లైటింగ్, ఫౌంటైన్, చిల్డ్రన్స్‌పూల్ మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అలాగే స్విమ్మింగ్ పూల్‌కు అదనంగా వాటర్ పైప్ అడుగుతున్నారని, దానిని కూడా పరిశీలించి, పైప్‌లైన్ ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్‌రావు, వైసిపి ఇన్‌చార్జ్‌లు ఉడుముల నరసింహారెడ్డి, టిఎల్‌వి ఆంజనేయులు, స్విమ్మింగ్ పూల్ సొసైటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొమ్మూరి కనకారావు

సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం

మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకా రావు తెలిపారు. గత నాలుగేళ్లలో ఎస్సి,ఎస్టి, బిసి,మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. గురువారం తాడేపల్లి బైపాస్ రోడ్డులోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్యోతిరావ్ పూల్, అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. సమావేశంలో వైసిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎం.ప్రకాశ్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న రత్న ప్రభాకర్, నాయకులు

రోటరీ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -మంగళగిరి

రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి రోటరీ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ 118వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ జిల్లా 3150 పూర్వపు గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్, జిల్లా నాయకులు కేఎస్‌ఆర్కే ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేశారు. పేదలకు భోజన పొట్లాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు టి సతీష్ బాబు, క్లబ్ డైరెక్టర్లు తుల్లిమిల్లి రామకృష్ణ, జి. బిక్షారావు, పి.నిరంజన్ గుప్తా, డి. శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావు, జి.సురేష్, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

ఎన్నికల ముందు వైసిపి హామీగా ఇచ్చిన సిపిఎస్ రద్దును అడిగినందుకే ఉపాధ్యాయులను ఆంక్షల పేరుతో వారి హక్కులను కాలరాసేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, తక్షణమే ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పొన్నూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కా శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఆప్త) - పొన్నూరు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంఆర్ఓ ఫీస్ ఎదురుగా నిర్వహించిన నిరసన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు విజయవాడ వేదికగా చేసిన మిలియన్ మార్చ్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతిపెద్ద తిరుగుబాటు అని, ఐక్యతతోనే హక్కులను కాపాడుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోగలమని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల డిమాండ్లకు మద్దతిస్తున్నట్లు తెలిపారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలపై సదస్సు



మాట్లాడుతున్న శ్రీ నిధి గ్రూపు ప్రతినిధి ఆశిష్ మిట్టల్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాల పైన కెఎల్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇసిఎం, సిఎస్‌ఐటి, ఇంకుబేషన్ సెంటర్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సుకు ఇంక్యుబేషన్ సిఇఒ గోవిల్ అలోక్, ఆచార్య కె.రాఘవరావులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనిధి గ్రూపు ప్రతినిధి ఆశిష్ మిట్టల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశిష్ మిట్టల్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాస నైపుణ్యాల గురించి వివరించారు. నూతన ఆవిష్కరణల విధానాలను విశ్లేషించారు. ఈ విధమైన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రామకష్ణ, విభాగ అధిపతులు డాక్టర్ పిఎస్.ఒ.అరుణశ్రీ, డాక్టర్ కె.అమరేంద్ర , విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కళలపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక యడ్ల లింగయ్య కాలనీలోని ఎయిడెడ్ పాఠశాల్లో గురువారం పట్టణానికిచెందిన నవచైతన్య కళామండలి సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్తులకు కళలపై అవగాహన కల్పించారు. సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ పీఠర్ థామస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సామాజిక అంశాలు, కళలు, సాంస్కృతిక అంశాలు, దేశభక్తి పై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. విద్యార్థులో ఉన్నత విలువలు పెంచేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. కళాబృందాలు పాటల ద్వారా విద్యార్థులకు భాష, సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మి, జి.బాలరాజు, ప్రవీణ్‌పాల్, ఉపాధ్యాయులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ పవని ప్రియాంక

400 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-తెనాలి

వాతావారణం మారినపుడు వచ్చే జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులు, చెవి, గొంతు నొప్పి వంటి సమస్యలపై వైధ్యులను సంప్రదించాలని హ్యాపి హాస్పిటల్ అధినేత డాక్టర్ పవని ప్రియాంక చెప్పారు. స్థానిక మారీసేపేటలోని ఎన్‌సిఆర్‌ఎం హైస్కూల్‌లో హ్యాపి హాస్పిటల్, రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. శిభిరాన్ని చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం ప్రారంభించారు. దాదాపు 400 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఇఎన్‌టి స్పెషలిష్ట్ డాక్టర్ అరుణ్‌తేజ చెవి, ముక్కు, గొంతు సమస్యలు, వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్, రెడ్‌క్రాస్ కార్యదర్శి ఎం.భానుమతి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, స్వామి, భాస్కరరావు, హ్యాపీ హాస్పిటల్ హెచ్‌ఆర్ టి.ఉదయ్‌భాస్కర్, పిఆర్వో శెట్టి సురేంద్ర, సాంబయ్య, వాణి, పూజ, రెడ్‌క్రాస్ బృందం కె.లీలాకుమార్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

ముఠా కార్మికునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామానికి చెందిన నాంపల్లి నరసింహారావు తాడేపల్లిలోని యార్డులో ముఠాపని చేస్తూ ప్రమాదవశాత్తు, యూరియా బస్తాలు పడి కాలు విరగింది. కాలుకు ఆపరేషన్ జరిగి, ఇంటి వద్ద ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి నరసింహారావు కుటుంబానికి గురువారం గ్రామ వైసిపి నాయకులు ద్వారా రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి తాడేపల్లి మండల నాయకులు మున్నంగి వివేకానంద రెడ్డి, వైసిపి గ్రామ నాయకులు వెంకటేశ్వరరావు, తులసీదాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మెప్మా ఆర్‌పిలు ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు



మెప్మాల ధర్నాలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

మెప్మా ఆర్పీల సమస్యలను పరిష్కరించాలని, ఎలాంటి కోతలూ లేకుండా వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర సమస్యలపై గుంటూరు నగర మెప్మా ఆర్‌పిల యూనియన్ ఆధ్వర్యంలో మెప్మా జిల్లా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మెప్మా అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూని యన్ నగర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇస్తున్న రూ.8వేలల్లో కూడా కోతలు పెట్టటం వల్ల ఆర్‌పిల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. నెలకు రూ.5వేలు, రూ.6వేలకు మించి రావట్లేద న్నారు. అధికారులను ప్రసన్నం చేసుకుంటే పూర్తి జీతం వస్తుందని భ్రమలు కల్పించటం మానుకోవాలని, ఆర్‌పిల పట్ల వివక్ష ధోరణి సరికాదన్నారు. తక్షణమే ఆర్‌పిల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. బి.రమణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో జిల్లా అధ్యక్షులు టి.అచ్చమాంబ, నగర ప్రధాన కార్యదర్శి రమాదేవి, సైదాబీ, రత్నకుమారి, సీతారావమ్మ, అనూష ప్రసంగించారు.

25, 26 తేదీల్లో ఆర్‌విఆర్ అండ్ జెసిలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లో అన్ని కళాశాలల ఉపాధ్యాయులకు పురుషులు, మహిళల విభాగాల్లో బాడ్మింటన్ పోటీలు ఈనెల 25, 26 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ కాలేజి టీచర్స్ బాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో తమ కళాశాలలో నిర్వహిస్తు న్నట్లు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టోర్నమెంట్‌కి సంబంధించిన పోస్టర్‌ను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ గురువారం ఆవిష్కరించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా నిరంతరం విద్యార్థులకు తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులకు ఇటువంటి క్రీడలు శారీరక, మానసిక ఉత్తేజానికి దోహదం చేస్తాయన్నారు. ఈ పోటీలను తొలిరోజు గుంటూరు ఎస్‌పి కె.ఆరిఫ్ హఫీజ్ ప్రారంభిస్తారని, రెండోరోజు ఏపీ కాలేజి టీచర్స్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వీరభద్రరావు, కళాశాల ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళి మోహన్, డాక్టర్ జగదీష్ మద్దినేని, కళాశాల పాలక మండలి సభ్యులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.గౌరీశంకర్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

24,25 తేదీల్లో హిందూ ఫార్మసీలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో ఈనెల 24,25 తేదీలో స్పర్థా 4త్ హెచ్‌సిఒపి స్పోర్ట్స్ మీట్-2కె23 నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వినాగభూషణం తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జూపూడి రంగరాజు మాట్లాడుతూ శుక్రవారం ప్రారంభం కానున్న స్పోర్ట్స్‌మీట్ ప్రారంభోత్సవానికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ అండ్ డీన్ ముఖ్య అతిధిగా హాజరవుతారన్నారు. గుంటూరు, కృష్ణ ప్రకాశం, బాపట్ల జిల్లాలలోని ఫార్మసీ కలాశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలియచేశారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్, నగదు బహుమతులను ఇవ్వనున్నట్లు తెలియచేశారు. 25న స్పోర్ట్స్‌మీట్ ముగింపురోజు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతిపవార్ బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండ రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.సీతాదేవి, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సి.హెచ్.అజిత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న జూపూడి రంగరాజు, తదితరులు

నర్సింగ్ విద్యార్థినికి వేద సీడ్స్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుంటూరు

పెదకాకాని గ్రామానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని ఎద్దనపూడి కీర్తి కాలేజీ మొదటి సంవత్సరం ఫీజు నిమిత్తం రూ.20వేలను వేదసీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ గురువారం స్థానిక అరండల్ పేట 11/3 లోని సంస్థ కార్యాలయంలో అందచేశారు. పిడుగురాళ్ళలోని డాక్టర్ అంజిరెడ్డి కాలేజీ ఆఫ్ నర్సింగ్‌లో చదువుతున్న కీర్తి ఆర్థిక పరిస్థితి బాలేదని, చదువు కొనసాగించడం కష్టమవుతుందని తెలుసుకున్న సిస్టర్ జయరత్నబాల, సిస్టర్ క్లీటస్ కలసి ధర్మచరణ్ వద్దకు విద్యార్థిని తీసుకువచ్చి పరిస్థితిని వివరించారు. స్పందించిన తులసీ ధర్మచరణ్ కీర్తి చదువు పూర్తయ్యే వరకూ మొత్తం ఖర్చు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ ఉన్నత చదువులతోనే విద్యార్థుల జీవితాలు మెరుగుపడతాయని, వారికి తోడ్పాటు ఇవ్వడం ఒక బాధ్యతగా అందరూ భావించాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూ డదని, ఏంతో మంది పేదరికాన్ని ఎదిరించి, ఉన్నత చదువులు చదివి, ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో కొలువు తీరారని వెల్లడించారు. కార్యక్రమంలో వేదసీడ్స్ జీఎం గుడి సతీష్‌కుమార్, హెచ్.ఆర్. మేనేజర్ తోట రంగారావు, డీజీఎం నీలం శివరామకష్ణ , డీజీఎం తేలప్రోలు వెంకట్రావు, పీఆర్‌ఓ గాజుల సాయిరాం పాల్గొన్నారు.


విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేస్తున్న తులసీ ధర్మచరణ్

అంగన్‌వాడీలకు నాణ్యమైన సరుకులు అందించాలి

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులు సక్రమంగా సరఫరా జరిగేలా సంబంధిత సరఫరా ఏజెన్సీలను సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టరేట్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు పోషక వస్తువుల సరఫరాపై కలెక్టర్ సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న వైయస్సార్ పోషణ కిట్లు, ఫోర్టిఫైడ్ రైస్, నూనె, కందిపప్పు, కోడిగుడ్లు నిర్దేశిత పరిమాణంలో, నాణ్యతగా ఉండేలా సిడిపిఓలు తప్పని సరిగా పరిశీలించాలన్నారు. ఫోర్టిఫైడ్‌రైస్, కంది పప్పు, నూనె అంగన్‌వాడీ కేంద్రాలకు యండియు యూనిట్ల ద్వారా సకాలంలో సరఫరా జరిగేలా పౌర సరఫరాల సంస్థ, పౌర సరఫరాల శాఖాధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వైయస్సార్ పోషణ కిట్లు, కోడిగుడ్లు నిర్దేశిత తేదీలలో ఏజెన్సీలు సక్రమంగా సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పోషక వస్తువులకు పెద్ద ఎత్తున నగదు ఖర్చు చేస్తుందని, గర్భిణీలు, చిన్నారులు ముఖ్యంగా, రక్తహీనత గర్భిణీలు, బరువు తక్కువ ఉన్న చిన్నారులు ఖచ్చితంగా అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహారం తీసుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఓ కె.చంద్రశేఖర్‌రావు, జిల్లా మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మనోరంజని, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ లక్ష్మీ, జిల్లా పౌర సరఫరాల అధికారిణి పద్మశ్రీ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రావణ్‌కుమార్, సిడిపిఓలు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్


మాట్లాడుతున్న నగర కమిషనర్

అడ్వర్టైజింగ్ బకాయిల వసూళ్ళకు కార్యాచరణ

ప్రజాశక్తి-గుంటూరు : నగరంలో అడ్వర్టైజింగ్ బోర్డు, హోర్డింగ్ ఏజన్సీల నుండి మీడియా డివైజ్ డిస్‌ప్లే ఛార్జీల బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి, ఏసిపి, టిపిఎస్‌లకు బాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సిటీ ప్లానర్‌ను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మీడియా డివైజ్ ఫీజుల వసూళ్లు వేగవంతం చేయాలని, బకాయిల వసూళ్ళపై పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ప్రత్యేక బందాల ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ఫీజులు చెల్లించనివారి బోర్డులను తొలగించాలని స్పష్టం చేశారు. బోర్డులకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని, ప్రతి బోర్డ్‌కు జియోట్యాగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల విస్తరణ జరుగుతున్న ప్రాంతాల్లో టి.డి.ఆర్. బాండ్లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విస్తరణ పనులు జరిగిన ప్రాంతాల్లో డ్రైన్ నిర్మాణం జరిగినచోట విద్యుత్ స్తంభాలు షిఫ్ట్ చేయాలని సిపిడిసిఎల్ ఈఈని ఆదేశించారు. సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటుచేసి, రీసర్వే వేగవంతానికి చర్యలు తీసుకోవాలని సిటి ప్లానర్‌ని ఆదేశించారు.సమావేశంలో సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఏ.సి.పి.లు కాలేష, బాబురావు, అశోక్ కుమార్, అజయ్ కుమార్, సూపరిండేంట్ ప్రసాద్, టి.పి.ఎస్.లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

నేటి నుండి తాగునీటి సరఫరా యథాతథం

పైప్‌లైన్ అనుసంధానం పనులు పూర్తి

ప్రజాశక్తి-గుంటూరు

స్తానిక నెహ్రూ నగర్ రిజర్వాయర్ నుండి లాడ్జి సెంటర్‌లోని హెచ్‌ఎల్‌ఆర్‌కు తాగునీరు సరఫరా జరిగే 800 ఎం.ఎం.డయా పైప్‌లైన్ స్థానంలో 900 ఎం.ఎం.డయా పైప్‌లైన్ ఏర్పాటు, ఇంటర్ కనెక్షన్ పనులు పూర్తి అయ్యాయని జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం పాక్షికంగా, సాయంత్రం నుండి యధావిధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం చేపట్టిన పనులు గురువారం రాత్రికి పూర్తి చేశామన్నారు. పైప్‌లైన్ అనుసంధాన పనులతోపాటు, ప్రధాన పైప్‌లైన్ల మీద గుర్తించిన లీకుల మరమ్మతులు కూడా పూర్తి చేశామన్నారు. హెడ్ వాటర్ వర్క్స్ నుండి నెహ్రూనగర్, నెహ్రూ నగర్ నుండి హెచ్‌ఎల్‌ఆర్‌కు గురువారం రాత్రికి పంపింగ్ చేస్తామని, శుక్రవారం ఉదయం పాక్షిక సరఫరా, సాయంత్రం నుండి యధావిధిగా నగరంలో త్రాగునీటి సరఫరా జరుగుతుందని తెలిపారు.

పరిశీలించిన నగర మేయర్ : పైప్‌లైన్ అనుసంధానం, మరమ్మతుల పనులను నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు గురువారం పరిశీలించారు. ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందించటానికి పైప్‌లైన్ సామర్థ్యం పెంపు, లీకులకు మరమ్మతులు చేపట్టి, నీటి వృధాను అరికట్టటానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి, ప్రజలకు త్రాగునీరు అందించాలని మేయర్ అధికారులకు సూచించారు. పర్యటనలో వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఐశెట్టి కనకదుర్గ శ్రీనివాస్, పాపతోటి అంబేద్కర్,స్థానిక వై.యస్.ఆర్.సి.పి నాయకులు సాల్మన్ రాజు,అగ్గిపెట్టె రాజు,అంజుమన్ కమిటీ సభ్యులు సలాం, ఈ.ఈ సుందర రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు వృద్ధురాలి అప్పగింత

ప్రజాశక్తి-గుంటూరు

వృద్ధాశ్రమంలో ఇబ్బంది పడుతున్న 74 ఏళ్ల వృద్ధురాలిని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. స్థానిక పట్టాభిపురంలోని అనురాగ్ ఓల్డేజి హోం అండ్ కేర్ సెంటర్‌లో వృద్ధురాలు ఇబ్బంది పడుతుందని కలెక్టర్ దృష్టికి వచ్చిన అంశంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్త్రీ, శిశుసంక్షేమ శాఖ అధికారులు విచారించారు. వృద్ధురాలితో మాట్లాడి, ఆమె బంధువుల గురించి తెలుసుకొని, వారి చెల్లెలి కుమారుడికి అనురాగ్ ఓల్డేజి హోం వారి సహకారంతో వృద్ధురాలిని అప్పగించారు.

ఆరోగ్యానికి మించిన సంపద మరోటి లేదు

మణిపాల్ గుడ్ హెల్త్ రన్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆరోగ్యాన్ని మించిన సంపద మరోటి లేదని.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆహారనియామాలు పాటించాలని విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ తాంతిరానా టాటా చెప్పారు. గురువారం నాలుగు వేల మందితో మణిపాల్ గుడ్ హెల్త్ రన్‌ను ఆయన, మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ సుధాకర్ కంటిపూడి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాంతిరానా మాట్లాడుతూ నాలుగువేల మందితో ఈ రన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. నడక వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ అవయవదానానికి మరంత మంది ముందుకు రావాలని కోరారు. సమాజంలో ఇతరులను కూడా చైతన్యపరచాలని చెప్పారు. ఒక వ్యక్తి అవయవదానం చేస్తే ఎనిమిదిమంది వ్యక్తులకు కొత్త జీవితం ప్రారంభించిన వారవుతారని చెప్పారు. శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండాలంటే నడక ముఖ్యమని అన్నారు. అవయవదానం కోసం క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం జీవన్‌థాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడారు. మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ తమ ఆసుపత్రి నిర్వహిస్తున్న సెకండ్ ఎడిషన్ రన్‌కు ప్రజల నుంచి వస్తున్న స్పందన తమకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోందని చెప్పారు. నడక వల్ల అవగాహన కలిగించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. మెరుగైన జీవనశైలితో అనేక వ్యాధులను తిప్పికొట్టవచ్చన్నారు. కూరగాయలు, పండ్లు, ఫైబర్ ఉండే పదార్థాలు తినడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చని, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం మేలని చెప్పారు. 5,10 కిలోమీటర్లకు సంబంధించి రెండు విభాగాల్లో ఈ రన్ నిర్వహించారు.

